




జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 10 | ఆగస్టు | 2025 • పేజీలు : 5

# గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలి

- ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి
- ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ”స్థానిక సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు,ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,

మిగతా 2 లో...






## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

2 పే...



## శీనన్న మీ ఆశీస్సులు కావాలి ఆశీర్వదించండి.. ఎమ్మెల్యే రాగమయి.

2 పే...

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికం గా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి,ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని,ఎం ఫోర్సమెంట్ పై

మిగతా 2 లో...

## సమస్యలు లేని సత్తుపల్లి గా తీర్చిదిద్దుతా... ఎమ్మెల్యే రాగమయి.



**పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు.**

**సత్తుపల్లి ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** ప్రజల కష్టసుఖాలలో వారికి అండగా ఉంటూ,ప్రజల వద్దకే ప్రజా పాలన అందిస్తానని, సమస్యలు లేని సత్తుపల్లిగా తీర్చిదిద్దుతానని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో సంబంధిత అధికారులతో కలిసి వార్డ్ అంతా కలియ తిరిగారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి పలకరిస్తూ ఎలా ఉన్నారు,ఏమైనా ఇబ్బంది ఉంద, ఫ్రీ కరెంటు వస్తుందా,

మిగతా 2 లో...

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక తెలంగాణ రాష్ట్ర ఉప మంత్రి బట్టి విక్రమార్క కు రాఖీ కట్టిన సీతక్క ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పవిత్రమైన రాఖీ రోజున సోదరి తన ప్రేమతో రాఖీ కట్టడం మనసుకు అపారమైన ఆనందాన్ని ఇస్తుంది. ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.మన రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ జీవితం సంతోషాలతో నిండిపోవాలని,ఆర్థికంగా మరింత బలపడాలని మనసారా ప్రార్థిస్తూ అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## శీనన్న మీ ఆశీస్సులు కావాలి ఆశీర్వదించండి.. ఎమ్మెల్యే రాగమయి.





**సత్తుపల్లి ఆగస్ట్09(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, తెలంగాణ ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబుకు, వైరా నాయకులు బొర్రా రాజశేఖర్ కు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నారాయణపురం పొంగులేటి నివాసం లో ఎమ్మెల్యే దంపతులు వెళ్లి వారికి రాఖీ కట్టి, మిఠాయి తినిపించి అన్నయ్య మీ ఆశీస్సులు కావాలి, దీవించండి అంటూ రక్షాబంధన్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, మువ్వా ఆమెను ఆశీర్వదించినారు. మా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి...)

దృష్టి పెట్టాలని అదేశించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు,మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తిం చాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్, నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.

## చికెన్ సెంటర్ లో దొంగల భీభత్సం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక వీడియోస్ కాలనీ గట్టయ్య సెంటర్ టిడిపి ఆఫీస్ దగ్గర గల హారిక చికెన్ సెంటర్ షాప్ నందు దొంగల బీభత్సం సృష్టించారు అర్ధరాత్రి సమయంలో వెనుక నుంచి కడ్డీలను తొలగించి షాపు లోకి చొరబడి దొంగతనం చేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించారు. 60 వేల నగదు తో పాటు సెల్ ఫోన్లు దొంగలించబడ్డాయి. ఇదే విషయంపై ఉదయాన్నే యజమాని నరేష్ సీసీ కెమెరాలలో చూడగా తలకు లుంగీ చుట్టుకుని ముఖం కనపడకుండా చాక చక్యంగా దొంగతనం చేసినట్లు గమనించి స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నామని యజమాని నరేష్ తెలిపారు.

# గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్,క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు.గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలు కొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు,యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16,17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని,ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్,ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి&ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు.సమీక్ష లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,ఖమ్మం కలెక్టరేట్ లో పార్కింగ్ షెడ్ లు సోలార్ ప్యానెళ్లతో నిర్మించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇర్రిగేషన్ భూములు, దేవాదాయ భూముల వివరాలు సమర్పించనున్నట్లు తెలిపారు.ఈ సమీక్ష లో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఏడిఇ కమర్షియల్ నాగ మల్లేశ్వర రావు,రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు లేని సత్తుపల్లి గా తీర్చిదిద్దుతా... ఎమ్మెల్యే రాగమయి.

(మొదటి పేజీ తరువాయి...)



500 కి గ్యాస్ ఇస్తున్నారా, అంటూ ఆత్మీయ పలకరింపుతో ఉదయం ప్రజా పాలన ప్రారంభించారు. ఎవరైనా ఏదైనా సమస్య చెప్తే అప్పటికప్పుడే అధికారులతోటి మాట్లాడి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా మార్నింగ్ వాక్ చేశారు. చరిత్రలో ఇప్పటి ఎవరు చేయని విధంగా ఇంటి వద్దకు వచ్చి ఒక శాసన సభ్యురాలుగా గర్వపడకుండా మీకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడగటం 4వ ప్రజలకు ఆశ్చర్యపోయారు. బీటీ రోడ్లు,సైడ్ డ్రైన్స్ ,పరిశుభ్రత గురించి తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని, ఎవ్వరికి ఏ సమస్య లేకుండా అందరికీ అండగా ఉంటూ ప్రతి ఒక్కరిని పార్టీతో సంబంధం లేకుండా కలుపుకు పోతామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, బిల్లులు ఎంతవరకు వచ్చాయి ఎవరైనా అధికారులు ఇబ్బంది పెడుతున్నారా ఏ సమస్య ఉన్నా ప్రజాప్రతినిధులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోండి అని హామీ ఇచ్చారు. శాసన సభ్యురాలు తమ ఇంటి ముందుకు రావడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలియజేసి, మరి కొందరు రాఖీలు కట్టించుకొని ఆమెను ఘనంగా సత్కరించి,ఇలాంటి ఎమ్మెల్యే మాకు మళ్ళీ కావాలి అని మద్దతు సంపూర్ణంగా అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు,గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, గఫార్, యూనిస్,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, షరీఫ్ ,ఆంగోతు రామారావు, దూదిపాల రాంబాబు, నీరుడు రాజేష్,మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల విరివిగా పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల కు రాఖీ కట్టిన బ్రహ్మా కుమారీస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి రాఖీపౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ లోని మంత్రి క్వాటర్స్ లో ఆయనకు రాఖీకట్టి శుభాకాంక్షలు తెలియజేసిన బ్రహ్మకుమారీస్, ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నా తెలంగాణ ఆడపడుచులకు, నా ప్రియమైన అక్కా చెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. అన్నా చెల్లెళ్ల అనుబంధం వ్యక్తం చేస్తూ నీ కోసం నేనున్నాను అనే భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినం.అందుకే రాఖీ పౌర్ణమి మనందరికి ప్రత్యేకం. మీ అందరికి ఒక అన్నగా మీకు రక్షణ కల్పించే,మీ జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత నాది అని రాఖీ పండుగ సందర్భంగా మరో సారి ప్రకటిస్తున్నాను.ఆడబిడ్డల బాగుకోసం అహర్నిశలూ పని చేస్తానని హామీ ఇస్తూ అందరికి మరొక్కమారు రాఖీ పండుగ శుభాకాంక్షలు అన్నారు.

# ఘనంగా ఆదివాసీల దినోత్సవం హాజరైన ఎమ్మెల్యే రాగమయి

- ఆదివాసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**సత్తుపల్లి ఆగస్టు09 (ప్రజా జ్యోతి)** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఆదివాసీలందరూ పట్టణంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద శనివారం ఘనంగా ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీలు నమ్మకానికి విలువనిచ్చేవారని,మాట ఇస్తే ఖచ్చితంగా కట్టుబడి ఉంటారని వ్యక్తం చేశారు. అలాంటివారు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసీలకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, వారికి ఎటువంటి లోటు రాకుండా,అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. మా గెలుపులో ఆదివాసీల పాత్ర కీలకమైందనిఎంతో సపోర్ట్ చేసి, ప్రోత్సహించి,గెలుపు కోసం కృషి చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఆదివాసీల విషయంలో వారికి ఎటువంటి లోటు లేకుండా, ప్రభుత్వ నుంచి నా నుండి వారికి కావలసిన సౌకర్యాలు సమకూర్చుతామని తెలియజేశారు. వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనం దబాబు,పట్టణ కాంగ్రెస్ అధ్య క్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేం దర్ రెడ్డి,మట్టా చెన్నారావు, గఫార్, గొల్లమూడి మధు, మానుకోట ప్రసా ద్, ఆంగోతు రామారావు, ఆది వాసి నాయకులు,కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# బెటాలియన్ లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు09(ప్రజా జ్యోతి ):**మండల పరిధి లోని గంగారం 15వ ప్రత్యేక పోలీసు పటాలము నందు ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలకు సహాయ కమాండెంట్ ఎస్.డి.రంగారెడ్డి పాల్గొని ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం,కావున ఆదివాసీల ఆరద్యదైవమైన ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సహాయ కమాండెంట్ శ్రీ యస్. డి రంగారెడ్డి ,కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల ఐక్యతకి మరియు వారియొక్క నిజాయితీ కి ఏకలవ్యుడు నిధర్శనమని, అంతటి మహనీయుడికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నాడు స్మరించుకోవటం మన అందరి ప్రదమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఆదివాసిలు మాత్రమే కాకుండా ఇతర అన్నీ వర్గాలవారికి ఏకలవ్యుడు మార్గదశకుడని, అలాంటి గొప్ప వ్యక్తి ఆశయ సదనకై అందరూ కృషి చేయాలని వివరించారు.ఈ కార్యక్రమానికి ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చెన్నూరులో రైతుల రాస్తారోకో

- సహకార సంఘాల ద్వారా యూరియా సరఫరా లో పాస్ పుస్తకం ,ఆధార్ గుర్తింపు కార్డు జిరాక్స్ మినహాయింపు ఇవ్వాలి
- కౌలు రైతులకు యూరియా సరఫరా చేయాలి
- నెలకి ఒకసారి మాత్రమే యూరియా రైతు కు ఇవ్వడం సరికాదు
- పంట పొలాలు వదిలి ఎరువుల కోసం క్యూలో నిలబడే పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**కల్లూరు ఆగస్టు 09 ప్రజా జ్యోతి :**కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని, ఎరువులు సరఫరా లో సహకార సంస్థలు పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకోవడం సరైనది కాదు అని, రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చెన్నూరు లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన,ఎరువుల కోసం రైతులు మరియు రైతు కుటుంబ సభ్యులు క్యూలైన్లలో నిలబడి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అని అన్నారు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లాలో ఈపరిస్థితి రావడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా మంత్రి జోక్యం చేసుకొని రైతులకు యూరి పూర్తి స్థాయిలో అందించాలని కోరారు.కల్లూరు మండలం లో సాగర్ ఆయకట్టు మరియు చెరువుల పరిధిలో ముమ్మరంగా వరి నాట్లు సాగు అయిన నేపథ్యంలో ఎరువులు సరఫరా లో కోత లేకుండా, ఖమ్మం జిల్లాలో 7500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా కేవలం 4500మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించారని అన్నారు.కౌలు రైతులకు ఓటీపీ ద్వారా యూరియా అందించాలని.ప్రభుత్వం సహకార సంఘాలు, సోసైటిలకు యూరియా సరఫరా చేసి ఒక రైతుకు నెలలో ఒకసారి మాత్రమే యూరియా ఇవ్వడం జరుగుతుంది అని, ప్రైవేటు ఎరువులు దుకాణాలకు యూరియా తోపాటు ఇతర ఎరువులు తీసుకుని రైతులకు విక్రయం చేస్తేనే సర ఫరా చేయడం వల్ల ప్రభుత్వ సరఫరా కేంద్రాల్లో రైతులు ఒత్తిడి ఎదు ర్కొంటున్న పరిస్థితి ఉందని అన్నారు, ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్ర మంలో రైతులు రావూరి వెంకటేశ్వరరావు,ఆళ్ల శ్రీకాంత్ దంతాల లక్ష్మయ్య, నల్లమాటి రామక్రిష్ణ, మాదల భధ్రయ్య,గింజుపల్లి అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలక పాత్ర

- డిసిసి కార్యాలయంలో క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవ వేడుకలు
- పార్టీ జెండా ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ముంబై సమావేశాల ప్రసంగించిన ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం ఈ సందర్భంగా స్వతంత్ర భారత కోసం ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడటానికి క్విట్ ఇండియా ఉద్యమం ముఖ్య పాత్ర పోషించింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర భారత కోసం, బ్రిటిష్ పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం దీనిని ఆగస్టు ఉద్యమం అని కూడా అంటారు. క్రిప్స్ మిషన్ విఫలమైంది, 1942 ఆగస్టు 08 న,బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో గాంధీ చావో బ్రతుకో కి పిలుపునిచ్చారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారతదేశ నుంచి క్రమబద్ధమైన బ్రిటిష్ ఉపసంహరణ కోరుతూ భారీ నిరసనలు ప్రారంభించింది. యుద్ధంలో మునిగి ఉన్నప్పటికీ దీనిపై చర్యలు తీసుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధంగానే ఉంది గాంధీ ప్రసంగించిన గంటలోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్ని విచారణనేది లేకుండా జైల్లో వేసింది.ఇలాంటి అనేక ఉద్యమాలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మహాత్మా గాంధీ ని అనుసరించుకు దేశ మొత్తం క్విట్ ఇండియా ఉద్యమాన్ని డూ ఆర్ డై అనే నినాదంతో ప్రారంభించి దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఉద్యమాల ఎందరో ఉద్యమ వీరులు అసువులు బాసారు ఆనాటి ఉద్యమ పట్టిమను ప్రశంసిస్తూ ఈనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం మనం ఈనాడు స్వతంత్ర భారతంలో జీవించటం ఆనాటి ఉద్యమం పటిమేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కమతం రామకృష్ణ, వాసీం, జాకీర్ హుస్సేన్,జాని మియా,పర్వత శ్రీనివాస్,కాళంగి కనకరాజు, గడ్డం వెంకటయ్య,తిరుమలశెట్టి జయప్రకాష్నాయుడు, కాశిని శ్రీనివాస్ ,కొలికపొంగు రమేష్,రమణ, చల్లా ప్రతిభారెడ్డి,ఊరుకొండ చంద్రిక,కొత్తపల్లి పుష్ప,అన్నపూర్ణ, సుకన్య,రమాదేవియశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి ఆగస్టు09(ప్రజా జ్యోతి):** రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలువురకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్ ఐ అశోక్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, మానుకోట ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహ కు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంధానికి ప్రతిరూపంగా,ప్రతి ఆడబిడ్డ సోదరులకు రాఖీ కట్టి ఆనందాన్ని వ్యక్తపరుస్తారని, అదే భావంతో నియోజకవర్గంలో ఉన్న సోదరులు అందరూ నా తోబుట్టువులతో సమానమని,నియోజక వర్గంలో ప్రతి ఇల్లు నా పుట్టినిల్లు అని,ప్రతి ఇంట్లో నాకు సోదరి,సోదరీమణులు ఉన్నారని,మీ ఇంటి ఆడ బిడ్డగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# కామ్రేడ్ దొంగల కోటయ్య మృతికి సిపిఎం నేతలను నివాళి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ దొంగల కోటయ్య శనివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి,పూలదండలు వేసి సిపిఎం నేతలు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రమ్, బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ, బొంతు రాంబాబు,ఖమ్మం నియోజకవర్గ బాధ్యులు జబ్బ ర్ మీరా సాహెబ్,ఎస్ నవీన్ రెడ్డి, భూక్యా శ్రీను, సుదర్శన్,బత్తిని ఉపేందర్, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు. కామ్రేడ్ దొంగల కోటయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా బావాలకి ఆకర్షితులై నాటునుండి చనిపోయే వరకు ఎర్రజెం డాను వదలకుండా నిలిచాడని అన్నారు. టేకులపల్లి ప్రాంతంలో పార్టీ అభివృ ద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు.నిజాయితీకి నిబద్ధతకు నిలువెత్తు నిదర్శ నంగా నిలిచిన కామ్రేడ్ కోటయ్య మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు.కామ్రేడ్ కోటయ్య కుటుంబం యావత్తు పార్టీలో పనిచేస్తున్నారు అన్నారు.కోటయ్య కుమారుడు దొంగల తిరుపతరావు సిపిఎం ఖానాపురం హవేలీ మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

# ఎర్రబోడులో ఘనంగా ఆదివాసి దినోత్సవం



**కారేపల్లి, ఆగస్టు 9 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఎర్రగుడు గ్రామంలో బొడ్రాయి సెంటర్లో శనివారం ఆదివాసి ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఎర్రబోడు మాజీ సర్పంచ్ కులసం సత్యనారాయణ ఆధ్వర్యంలో కొమరం భీమ్ ఫోటోకి పూలతో నివాళులర్పించి జండా ఆవిష్కరణ చేశాడు జరిగింది అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కొమరం భీమ్ కి గాని వాళ్ళ అర్పించి కొమరం భీమ్ ఆసియా సాధన కొరకు మనందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూణెం బాబు, పండక కొండయ్య, నర్సింగ్ సత్యనారాయణ, శర్మ, భద్రయ్య, పిండకట్ల కృష్ణయ్య, చింత సర్వేశ్, పూనం రఘు,కురుసం రాకేష్, షరప తిలక్, అయినాల బుచ్చయ్య, కుంజసర్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# 22న టీసీసీ వార్షికోత్సవానికి హాజరు కావాలని మంత్రి పొంగులేటికి ఆహ్వానం

- విన్నవించిన అధ్యక్షులు బిషప్ సుదర్శనం

**తల్లాడ, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి న్యూస్):** ఈనెల 22న కల్లూరు లో జరిగే తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వార్షికోత్సవ మహాసభ కు హాజరుకావాలని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డినీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డేవిడ్ సుద ర్శనం ఆహ్వానించారు. ఈ సం దర్భంగా మంత్రి సానుకూలం గా స్పందించారని సుదర్శనం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కన్వీనర్ యం. నిరీక్షణ రావు, కల్లూరు మండల వైస్ ప్రెసిడెంట్ అర్జున్ రావు, పెను బల్లి మండలం సెక్రటరీ మార్క్ పాల్గొన్నారు.



# సోదర భావంతో బిజెపి రాష్ట్ర నాయకులు జయశంకర్ భూపాలపల్లి ఇంచార్జ్ గల్లా సత్యనారాయణకు రాఖీ కట్టిన మహిళలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక బిజెపి రాష్ట్ర నాయకులు జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గల్ల సత్యనారాయణకు పలువురు ప్రముఖ మహిళలు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లా డుతూ భారతీయ కుటుంబ విలువలకు అన్నాచెల్లెళ్లకు,అక్కాతమ్ములకు అనురాగ బంధానికి ప్రాతికైన రక్షా బంధన వేడుకను ఆనందోత్సవాల నడు మ జరుపుకుంటున్నదుకు నాకు ఎంత గానో సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఈ రాఖీ పౌర్ణమి రోజున ప్రతి ఒక్కరు అన్న చెల్లెలకు,అక్క తమ్ము ళ్లకు సోదర భావంతో రాఖీ కట్టిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక శుభా కాంక్షలు.రాఖీలు కట్టిన ప్రముఖ మహి ళలు వ్యవసాయ



శాఖ అధికారి సరిత, దిలీప్ హాస్పటల్ చైర్మన్ పూడి రమా జ్యోతి,మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మి అనిత,బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, బిజెపి నాయకురాలు ఖమ్మం, కంటె



స్టెండ్ కార్పొరేటర్ చావ గిరిజాక్షి, రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్ష లు తెలియజేశారు.

# మృత్యు పాశాలుగా విద్యుత్ వైర్లు

- విద్యుత్ తీగలను పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు
- సమస్యను పరిష్కరిస్తామన్న బచ్చోడు విద్యుత్ శాఖ ఏఈ



**తిరుమలాయపాలెం, ఆగస్టు 9, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు క్లస్టర్ రాజారం గ్రామంలో పిల్లి గుట్టకు వెళ్ళు దారిలో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నాయని ఆ గ్రామ రైతులు విద్యుత్ తీగలను చేతితో పట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్నారు.. గత సంవత్సరాల కాలం నుంచి లైన్ మరమ్మత్తులు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు చెబుతున్నప్పటికీ వారు నిర్లక్ష్యం వహిస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అనే చందాగా విద్యుత్ అధికారుల తీరు కొట్టొచ్చినట్టు కనపడుతుంది. నిత్యం మండలంలో ఎక్కడో ఒకచోట విద్యుత్ ఘాతానికి పశువులు, రైతులు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన రైతులు రోడ్డున పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కొత్త విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి ఆ గ్రామ రైతుల సమస్యకు పరిష్కారం చూపించవలసిందిగా ఆ గ్రామ రైతులు కోరుతున్నారు.

## మా దృష్టికి రాలేదు మరమ్మతులు చేస్తాం. బచ్చోడు విద్యుత్ శాఖ ఏఈ మున్నూరు భాష

విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్న సంఘటనలో బచ్చోడు విద్యుత్ శాఖ ఏఈ మునీర్ పాషా స్పందించారు తీగలు కిందికి వెలాడుడుతున్నాయి అనే విషయం మా దృష్టికి రాలేదు, విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నది. ఇటువంటి సమస్యలు కొన్నిచోట్ల కనిపిస్తున్నవి మా సిబ్బందితో సమస్యను పరిష్కరిస్తాము అని తెలిపారు.

# ప్రభుత్వ చికిత్స నిరాకరించి వ్యక్తి మృతి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక పొన్నపూల వెంకటేశ్వర్లు, 51 సంవత్సరములు ఎర్లపూడి గ్రామ వాస్తవ్యులు, మంచుకొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చాలాకాలంగా మధ్యపాన వ్యసనానికి అలవాటుపడి దీర్ఘకాల అనారోగ్యంతో బల హీనమైపోయి నిరంతరం వ్యాధుల బారిన పడుతుండగా గ్రామ ఆశ కార్యకర్త, ఏ.ఎన్.ఎం,ఎం.ఎల్.హెచ్పి,గృహాన్ని సందర్శించి,గృహం వద్దే అతనికి మందులు అందించారు.కాగా, గత పది రోజులుగా పొన్నపూల వెంకటేశ్వర్లు జలుబు,దగ్గు, జ్వరంతో బాధపడుతుండగా ఆశ కార్యకర్త గృహాన్ని సందర్శించి పి.హెచ్.సి.లో డాక్టర్ వున్నారు,మీరు వస్తే పరీక్షలు చేసి మందులు ఇస్తాము అని చెప్పగా అతను నిరాకరించాడు.అయినా కూడా ఆశ కార్యకర్త మందులు ఇచ్చి ఆరోగ్య సలహాలు, సూచనలు చేశారు. తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలపగా అతను చికిత్స, మందులు వాడడానికి నిరాకరించారు.తీవ్ర అనారోగ్యంతో వున్న అతనిని ప్రశాంతి హాస్పటల్, ఖమ్మంలో కుటుంబం సభ్యులు జాయిన్ చేశారు . అక్కడ డాక్టర్లు అతనికి లాబోరేటరీ పరీక్షలు నిర్వహించి పచ్చ కామర్లు గా నిర్ధారించి చికిత్సలు అందిస్తున్న క్రమంలో పేషంట్ శరీరం చికిత్సకు సహకరించకపోవడం వల్ల ప్రశాంతి హాస్పటల్ డాక్టర్ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు రెఫెర్ చేయగా తేది 08.08.2025 నాడు మరణించారు. ఈ విషయాన్ని మంచుకొండ మెడికల్ ఆఫీసర్ తెలిపారు.


# ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ అండ్ బి రోడ్డు పక్కన చెట్లు

- బలరాం తండా సీసీ రోడ్డుని ఆనుకొని ప్రాణాంతకమైన బావి
- ప్రభుత్వ అధికారులు తక్షణం స్పందించి ప్రజలను కాపాడాలి
- బలరాం తండా ప్రజలు



**తిరుమలాయపాలెం, ఆగస్టు, 9 ప్రజాజ్యోతి :** మండల వ్యాప్తంగా ఎటు చూసినా మండల శివారు గ్రామాలలో ఏముంది గర్వకారణం ప్రాణాంతకమైన పరిస్థితుల్లో కూడా చర్యలు తీసుకొని ప్రభుత్వం అని ప్రజలు ప్రభుత్వాన్ని ఆక్షేపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే తిరుమలాయపాలెం మండల కేంద్రం నుంచి రమణా తండా మీదుగా వెళ్లే బలరాం తండా ఆర్ అండ్ బీ రోడ్డు ఇరువైపులా రోడ్డును కమ్మేసిన చెట్లు ఆటో వచ్చిన పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్న దయనీయమైన పరిస్థితి మారుమూల గ్రామాలను పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్న ఆ ప్రాంత ప్రజలు అధికార యంత్రాంగం మొద్దు నిద్ర, ఆర్ అండ్ బి వ్యవస్థ పల్లెటూర్లలోని రహదారులను పట్టించుకోని పరిస్థితి, ఇక ట్రాక్టర్, లారీ, హెవీ వెహికల్స్ వస్తే ఎదురుగా ప్రయాణించే వారి పరిస్థితి భయాందోళనల మధ్య వర్ణనాతీతం పల్లెటూర్లు ప్రగతికి పట్టుకొమ్మలు అని చెప్పుకోవడం తప్ప క్షేత్రస్థాయి నుంచి పల్లెటూర్లను పట్టించుకునే నాధుడే లేడని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు.

## ప్రాణాంతకమైన బాయి చర్యలు శూన్యం



ఆర్ అండ్ బి రోడ్డు నుంచి బలరాం తండా గ్రామానికి వెళ్లే సీసీ రోడ్డు పక్కన క నీసం అడుగు దూరం కూడా లేకుండా ప్రాణాంతకంగా వ్యవసాయ బాయి, క నపడకుండా కమ్మి వేసిన చెత్త, కొత్తవారు పోతే యమలోకానికి ద్వారం అన్న విధంగా దర్శనమిస్తున్న సంఘటన సీసీ రోడ్డు వేసిన కొత్తలో అడ్డుగా చిన్న చి న్న పిల్లర్లు పోసిన అవి విరిగిపోయిన పరిస్థితి నెలకొంది గ్రామాల్లో ఉన్న పరిస్థితులను అధికార యంత్రాంగానికి తెలియజేసి పనులు చేపట్టాల్సిన బలరాం తండా సెక్రటరీ ఏం చేస్తున్నాడో తెలియని పరిస్థితి ఆందోళనలో గ్రామ ప్రజలు ఇకనైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకొని ప్రమాదాలు పునరావృతం కా కముందే చర్యలు తీసుకోవాలని బలరాం తండా ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆదివాసీలు పోరాటాలతోనే హక్కులు సాధించాలి

- మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య
- రాష్ట్ర ఆదివాసీ నాయకులు దుగ్గి కృష్ణ





**కారేపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి :** ఆదివాసీలు తమ హక్కుల పరిరక్షణకై పోరాటాలతోనే సాధ్యపడుతుందని, ప్రభుత్వం పేరుకే గిరిజన చట్టాలని, అమలులో మాత్రం శూన్యమని మాజీ శాసనసభ్యులు ,ఆదివాసీ నేత గుమ్మడి నరసయ్య అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా శనివారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివాసీ నేతలు బచ్చలి వెంకటేశ్వర్లు, కల్తి రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు తమ సాంప్రదాయ రీతిలో నృత్యం చేసుకుంటూ, నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమరం భీము విగ్రహానికి పూలమాలలు వేయడంతో పాటు తుడుందెబ్బ కార్యాలయం వద్ద ఆదివాసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్తి రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ,ఆదివాసీ నేతలు మాట్లాడుతూ ఆదివాసీలు నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలుగానీ కనీస మౌలిక సదుపాయాలుగానీ వారి కి అందుబాటులోకి లేదన్నారు. తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారనీ , తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ వనరులు, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.అటవీ, అటవీయేతర భూములను, ఉమ్మడి భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పెసా,అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా ఉన్నందున వీటిని నిర్దాక్షిణ్యంగా రద్దుచేయడానికి అటవీ సంరక్షణ నియమాల పేరుతో 2023లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటివరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురవుతున్నాయన్నారు. మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్ ను సృష్టిస్తామంటూ మోదీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిందనీ, వందలాది మంది ఆదివాసీలపై కేసులు పెట్టారని, ఇదెక్కడి న్యాయమన్నారు. మనమందరం కొమరం భీం ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుగ్గి కృష్ణ, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు బచ్చలి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వీసాల రాంబాబు, సింగరేణి మండల ప్రధాన కార్యదర్శి యదల్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జ రామారావు, ఈసం భాస్కర్, ఆదివాసి జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు, హెల్త్ సెంటర్ ఉద్యోగుల సంఘం నాయకురాలు జ్యోతి, పూనెం శివరాం ,తాటి రామారావు, తాటి సరోజిని, కురసం సత్యనారాయణ ,బొర్రా స్వామి, పొడుగు పెంటయ్య , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

- పలువురు నాయకులు రాఖీ కట్టిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి





**కల్లూరు ఆగస్టు 09 ప్రజా జ్యోతి :** కల్లూరు పట్టణంలో అన్నా చెల్లెల అనుబంధాలకు ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా వైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు కు రాఖీ కట్టి ఆశీస్సులు అందుకున్న కల్లూరు ఏం సి చైర్మన్ భాగం నీరజ చౌదరి. కల్లూరు మండలంలో పట్టణ నాయకులు ప్రజా ప్రతినిధులుకు రాఖీలు కట్టి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కల్లూరు మండలం సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, దామల రాజు, దామాల సురేష్, ఉబ్బన శ్రీనివాసరావు, ఉబ్బన రాంబాబు, బత్తుల రాము, షేక్ తురావలి, షేక్ హుస్సేన్, వేము దినకర్, జయరాజు, తుక్కిళ్ల దుర్గాప్రసాద్, పెద్ద బోయిన శ్రీనివాసరావు, లకు రాఖీ కట్టి ఆశీస్సులు అందుకున్న ఏఎంసి భాగం నీరజ చౌదరి.

# అక్కాచెల్లెళ్ల, అన్నదమ్ముల అనురాగానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

- తహసిల్దార్ లూథరన్ విల్సన్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 9, ప్రజాజ్యోతి :** రాఖీ పౌర్ణిమ ను పురస్కరించుకొని తిరుమలయపాలెం తహసిల్దార్ కార్యాలయంలోని ఆడపడుచులు ఆత్మీయంగా రాఖీ పౌర్ణమి కి ప్రతీకగా తహసిల్దార్ లూథరన్ విల్సన్ కు రక్షక బంధాన్ని కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా విల్సన్ మాట్లాడుతూ అన్నదమ్ముల అక్కచెల్లెళ్ల అనుబంధాన్ని చాటి చెప్పే ప్రత్యేకమైన పండుగ రాఖీ పౌర్ణమి అని, అదేవిధంగా అన్నదమ్ములు సురక్షితంగా జీవించాలని చెల్లెలు కోరుకుంటే, ప్రతి విషయాల్లో మేము అండగా ఉంటాం అని అన్నయ్యలు చెప్పకనే చెప్పే గొప్ప పండగ ఈ రాఖీ పండగ అని తెలియజేశారు, రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామ గ్రామాల నుంచి తిరుమలాయపాలెం మండలానికి త్వరలో వచ్చిన తోబుట్టువులకు, అన్నదమ్ములకు తహసీల్దార్ కార్యాలయం తరుపున ప్రత్యేకమైన రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సోదర భావంతో మంత్రికి రాఖీలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో మెరిసింది. వివిధ హోదాల్లో ఉన్న మహిళలు,గృహిణులు రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సోదర భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు అందించారు.మీరు మా సోదరుడు మాత్రమే కాదు మా కుటుంబానికి అండ అని పలువురు మహిళలు హృదయపూర్వకంగా పేర్కొన్నారు.మంత్రి కూడా స్నేహపూర్వకంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుభకార్యక్రమాలకు హాజరైన మంత్రి, అక్కడ కూడా మహిళల నుంచి రాఖీలు కట్టించుకున్నారు.

# సెప్సిస్,మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ తో రమాదేవి మృతి

- పి. హెచ్. సి. పేదగోపతి డాక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తడకమల్ల రమాదేవి, 47 సంవత్సరములు, పెదగోపతి వాస్తవ్యురాలు గత మూడు రోజులుగా చలితో జ్వరంతో బాధపడుతుండగా గ్రామ ఆశ కార్యకర్త ఏ.ఎన్.ఎం.ఇంటిని సందర్శించి తాత్కాలిక ఉపశమనం కోసం మందులు ఇచ్చి వెంటనే పి.హెచ్.సి.కి వచ్చి డాక్టర్ ని కలిసి లాబోరేటరీ పరీక్షలు,చికిత్స పొందాలని, అశ్రద్ధ చేయవద్దని చెప్పినారు. రమాదేవి 05.08. 2025 మధ్యాహ్నం 2:16 గంటలకు తీవ్ర జ్వరం,అస్వస్థతతో ఖమ్మం సిటీలోని సంకల్పచికిత్స నిమిత్తం చేరగా పేషంట్ కు మలేరియా ఆంటిజెన్ టెస్ట్,డెంగ్యూ ఆంటిజెన్ టెస్ట్NS1 ,డెంగ్యూ ఎలిసా టెస్ట్,సి.బి.పి.టెస్ట్, రీనల్ ఫంక్షనింగ్ టెస్ట్ లు చేయగా సెప్సిస్,మల్టీ ఆర్గాన్ ఫంక్షనల్ ఫెయిల్ గా నిర్ధారించి చికిత్సలు అందించగా తేది 06.08.2025 సాయింత్రం 4.24 నిమిషాలకు మృతిచేందినట్లుగా ధ్రువీకారించారని పేదగోపతి మెడికల్ ఆఫీసర్ డా. కె. రాధాకృష్ణ తెలిపారు.

## అస్వస్థతతో ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తనికెళ్ల గ్రామంలో ఫీవర్ సర్వే లో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న క్రమంలో కూచిపూడి హరిత జ్వరంతో బాధపడుతున్నట్లుగా గుర్తించి ఆమెను, ఆమె కుటంబ సభ్యులను వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చికిత్స తీసుకోవలసినదిగా ఆహ్వానించగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాకుండా తేది 06.08.2025 నాడు గ్రేస్ హాస్పిటల్ ఖమ్మంలో జాయిన్ అయ్యారు. అక్కడ ఆమెకు లాబోరేటరీ పరీక్షలు నిర్వహించి తగిన వైద్యం అందించారు. డెంగీ పరీక్షల కోసం రక్త నమూనాలను సేకరించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని తెలంగాణ డయగ్నస్టిక్ హబ్ కు ఎలిసా టెస్టు కోసం పంపించగా రిసల్ట్ నెగటివ్ గా వచ్చింది. పేషంట్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించి తేది 07.08.2025 నాడు మరణించారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెదగోపతి వైద్యుడు డా.రాధాకృష్ణ తెలిపారు.

## టీడీపీ కార్యకర్తకి నివాళులు అర్పించిన మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ

**బోనకల్,ఆగస్టు 09,(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని చోప్పకట్లపాలెం గ్రామా నికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చామర్తి నాగేశ్వరరావు (55)శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, స్థానిక నాయ కులతో కలిసి పార్ధివదేహాన్ని సందర్శించి, పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. నాగేశ్వరావు మృతి పార్టీకి తీరని లోటని, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా తెలుగు యువత నాయకులు మైనేని రవికుమార్, మండల కార్యనిర్వాహక కార్యదర్శి మండేపూడి మోహనరావు, టి.ఎన్ టి. యు. సి మండల అధ్యక్షుడు మండేపూడి గోర్కె, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏసుపోగు నాగేశ్వ రరావు, వివిధ హోదాలో ఉన్న నాయకులు. సంగపు. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

